


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 03 డిసెంబర్ 2025 పేజీలు 06


## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**జన్నారం, డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అటవీ డివిజన్ ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలోగల మొర్రిగూడ వాగులో నుంచి సోమవారం సాయంత్రం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న




ట్రాక్టర్ ను తమ సిబ్బంది పట్టుకొని రేంజ్ కి తరలించినట్లు రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ తెలిపారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ మొర్రిగూడ గ్రామానికి చెందిన బాదావత్ శ్రీనివాస్ దని తేలిందని తెలిపారు. కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో నుంచి ఇసుకను ఎట్టి పరిస్థితుల్లో తీయరాదనీ, గుట్టు చప్పుడు కాకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని, అలాంటి వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. పట్టుకున్న వారిలో ఇంధన్ పల్లి సెక్షన్ ఆఫీసర్ రవి, బీట్ ఆఫీసర్ తన్వీర్ భాష, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారని ఆయన తెలిపారు.

## నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**- నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలి - ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి - ఎన్నికల గుర్తుల కేటాయింపులలో జాగ్రత్త వహించాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**






**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామపంచాయతీలో ఈ నెల 3వ తేదీ నుండి జరగనున్న 3వ విడత నామినేషన్ ప్రక్రియ కొరకు చేసిన ఏర్పాట్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్,సిఐ.లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్,నామినేషన్,నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా,పోస్టల్ బ్యాలెట్ పంపిణీ,ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు,ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ,ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. (మిగితా..2లో)

## సీయం సభ ఏర్పాట్లను పరిశీలించిన

### ఇంచార్జ్ మంత్రి జూపల్లి క్రిష్ణరావు



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

రైజింగ్ తెలంగాణ నంబర్ వన్ 2047 లక్ష్యం గా ప్రజా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని పర్యాటక , ఎక్సైజ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. ఈనెల 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ పర్యటన నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈనెల 4న మధ్యాహ్నం 2 గంటలకు సీయం రేవంత్ రెడ్డి రానున్నట్టు తెలిపారు. సీయం నేతృత్వంలో ప్రజాప్రభుత్వం రెండేళ్ళ ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటుందన్నజరుపుకుంటుందన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధమైనట్టు తెలిపారు. దాదాపు 500 కోట్లతో ఇక్కడ పలు అభివృద్ధి పనులకు సీయం శంఖు స్థాపనలు చేయనున్నట్టు తెలిపారు. పోలీస్ స్టాఫ్ క్వార్టర్స్,మహిళల ఆర్థిక ప్రగతి కోసం పెట్రోల్ బంకులు,స్కూల్ బిల్డింగ్స్ లాంటి అభివృద్ధి పనులకు పునాది పడనుందన్నారు. అలాగే మహిళాసంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసారన్నారు. గత 64ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయనంతగా 8లక్షల కోట్లు అప్పులు చేసి పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. అయినప్పటికీ ఆ అప్పుకు నెలనెలా వడ్డి చెల్లిస్తూ కూడా తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ఏమాత్రం విస్మరించకుండా రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా ఆగకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ( మిగితా..2 లో )

## దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**




**మంచిర్యాల,డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్ :**

దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తెలిపారు. ( మిగితా...2లో )

## ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి

### స్వాగతం పలికిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



2లో

## నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని దహేగాం మండలం కొత్మర్, దహేగాం గ్రామపంచాయతీలు, పెంచికల్ పేట మండలంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి నామినేషన్ ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. దహేగాం మండలంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఎన్నికల సామాగ్రి నిల్వ, పంపిణీ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మిగితా. 2లో

సూర్య
www.suryaa.com
బుధవారం 03 డిసెంబర్ 2025

# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**- నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలి - ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి - ఎన్నికల గుర్తుల కేటాయింపులలో జాగ్రత్త వహించాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**

నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని,నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని,





ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.

అనంతరం కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో మద్దతు ధర ప్రకారం నగదు జమ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన పట్టణ ఆరోగ్య కేంద్రం, అమృత్ 2.0, సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదనంతరం 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదుల మరమ్మత్తు, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లా స్థాయి క్రీడా పోటీలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య

**మొదటి పేజీ తరువాయి...**

మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై జెండా ఊపి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ క్రీడాకారులు పోటీలలో నైపుణ్యం ప్రదర్శించాలని, జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సం.ల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సం.ల నుండి 54 సం.ల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) వివిధ విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు.



దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లా స్థాయి క్రీడా పోటీలు
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య
మొదటి పేజీ తరువాయి...
మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై జెండా ఊపి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ క్రీడాకారులు పోటీలలో నైపుణ్యం ప్రదర్శించాలని, జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సం.ల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సం.ల నుండి 54 సం.ల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) వివిధ విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు.



# సీయం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జ్ మంత్రి జూపల్లి క్రిష్ణరావు

**మొదటి పేజీ తరువాయి...**



రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా తెలంగాణ ప్రజానీకానికి ఈ రెండేళ్ళలో ఎన్నో సంక్షేమ పథకాలు,రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, సన్నబియ్యం,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉచిత కరెంట్, 500లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం ఇలా రెండేళ్ళ ప్రజా పాలన లో ప్రభుత్వం చేసిన మంచి పనులకు గుర్తుగా ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా అభివృద్ధి తోనే సమాధానం చెబుతామన్నారు. గెలుపుతోనే నోళ్లు మూయిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పాలనకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రెఫరెండమని ప్రజలు సరైన తీర్పు ఇవ్వబోతున్నారన్నకేటీఆర్ మాటలను బట్టి ఈ రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం బాగా పనిచేసిందని ఆయన గుర్తించాలన్నారు. విపక్షాలు అబద్దపు ఆరోపణలు చేసినా బట్ట కాల్చి మీద వేసినా జజూబ్లీ హిల్స్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరు పై సంతృప్తి కరంగా ఉన్నారన్నారు. జూబ్లీహిల్స్ లాంటి తీర్పే ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతరం వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఇవ్వబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేసారు. చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియాలన్నారు. అందుకే ప్రజా పాలన విజయోత్సవాలు అన్నారు జీడీపీ గణనీయంగా పెరిగిందన్నారు. డిసెంబర్ 8,9 తేదీలలో హైదరాబాల్‌లో రైజింగ్ తెలంగాణ నంబర్ వన్ 2047కు రూపకల్పన జరుతుందన్నారు. అందులో అన్నిరంగాల ఆర్థిక సంపద ఎలా పెంపొందించాలన్న అంశాలపై చర్చ జరుపుతూ అందుకు తగిన కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు. పారిశ్రామికీకరణ కోసం ప్రపంచ దిగ్గజ సంస్థలను ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చి స్థూల ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు.రాష్ట్ర వార్షికాదాయం 16లక్షల కోట్లను 2047 నాటికి దాదాపు పదిహేనింతలు పెంచడంపై దృష్టి పెట్టామన్నారు. అదే రైజింగ్ తెలంగాణ నంబర్ వన్ 2047 లక్ష్యమన్నారు.మూడు క్యాటగిరీలుగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఆదిలాబాద్ ,బోథ్, ఆసిఫాబాద్, నిర్మల్ అసెంబ్లీ ఇంచార్జీలు కంది శ్రీనివాస రెడ్డి,ఆడె గజేందర్, శ్యామనాయక్, శ్రీహరి రావు, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్,గోక గణేష్ రెడ్డి,బోరంచు శ్రీకాంత్ రెడ్డి,గండ్రత్ సుజాత, యువజన కాంగ్రెస్ నాయకులు , మహిళా విభాగం ,కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి

**మొదటి పేజీ తరువాయి...**



దహేగాం మండలం బిబ్రా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెంచికల్ పేట మండలం దరోగాపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన తీరు, వంటశాల, మధ్యాహ్న భోజనం పథకం అమలు, ఆహారం నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మండల పంచాయతీ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి స్వాగతం పలికిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల, సూర్య మేజర్ న్యూస్:**

ఈనెల 4 వతేదీన ఆదిలాబాద్ జిల్లాకేంద్రములో జరగనున్న సీఎం రేవంత్ రెడ్డిగారి పర్యటన దృశ్యా ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసినటువంటి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావుని మావల బైపాస్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి స్వాగతం పలికి వారితో కలిసి సభా స్థలి ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది.కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపూరావు, వేణుగోపాల చారి, ఆదిలాబాద్, బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జులు కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్, శ్యామ్ నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి, గండ్రత్ సుజాత, గణేష్ రెడ్డి, సంతోష్ రావు , డేరా కృష్ణ రెడ్డి, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్ర శేఖర్, మాజీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, రహీం ఖాన్, రెండ్ల రాజన్న , ప్రవీణ్ రావుల, అలీమ్ ఖాన్ ,సమీఉల్లా ఖాన్ , దినేష్ ,అక్షయ్ తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 03 డిసెంబర్ 2025



## ఏకగ్రీవమైన లింగయపల్లె సర్పంచ్ ను
# సన్మానించిన విశ్వబ్రాహ్మణులు

**జన్నారం, డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం లింగయ్య పల్లె సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్తపల్లి వనిత శ్రీనివాస్ లను మంగళవారం విశ్వబ్రాహ్మణ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం



అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణ కులానికి చెందిన కొత్తపల్లి వనిత సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఐదు సంవత్సరాల పదవీకాలంలో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు యశోద గురువయ్య, మండల అధ్యక్షులు వేయిగండ్ల రవి చారి, రెండ్లగూడ అధ్యక్షులు లక్ష్మణ చారి, ప్రధాన కార్యదర్శి బండోజి లక్ష్మీ నరసయ్య, శ్రీనివాస్, కిరణ్, కంచి నరసయ్య తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను 100 శాతం ప్రారంభించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలను 100 శాతం ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి ప్రకాష్ రావు లతో కలిసి కాగజ్ నగర్, ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో చేపట్టవలసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మున్సిపల్, గృహ నిర్మాణ, మున్సిపల్ వార్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రతి లబ్ధిదారులు ప్రారంభించేలా మున్సిపల్, గృహ నిర్మాణ, మున్సిపల్ వార్డు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీకి 498 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 391 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించడం



జరిగిందని, మిగిలిన 107 మంది లబ్ధిదారులు పనులు చేపట్టలేదని తెలిపారు. ఇందుకు గల కారణాలను తెలుసుకొని పనులు ప్రారంభించేందుకు మెప్మా క్రింద మహిళ సంఘాల నుండి రుణ సదుపాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి 458 ఇండ్లు మంజూరు కాగా ఇంకా 1505 ఇండ్లను ప్రారంభించలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ నెల 20వ తేదీలోగా పూర్తి అయిన ఇండ్లకు ప్రారంభోత్సవాలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు ప్రారంభించని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ



డి.ఈ. వేణుగోపాల్, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్,డిసెంబర్2,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. నవంబర్ 28, 29 తేదీలలో రంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు ప్రాంతంలో జరిగిన 44వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల ఖోఖో పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం





సాధించిన ఆసిఫాబాద్ గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాల విద్యార్థినులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, సహాయ గిరిజన అభివృద్ధి అధికారి శివకృష్ణ లతో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల విద్యార్థినులు క్రమశిక్షణ, సామర్థ్యం, కఠోర శ్రమతో తర్ఫీదు పొంది విజయం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారని తెలిపారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షణ అందించిన కోచ్ లు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఎం ఓ ఉద్ధవ్, జి సి డి ఓ శకుంతల, క్రీడా అధికారి షేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింబారావు, పి.డి. మీనా రెడ్డి, వసతి గ్రహ సంక్షేమ అధికారి సాయి బాబా, శిక్షకులు తిరుమల్, విద్యాసాగర్, అరవింద్, రాకేష్ పాల్గొన్నారు.

## పెంచికల్ పేట్ మండలంలో సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ల పర్వం

**పెంచికల్ పేట్ ,డిసెంబర్02,సూర్య మేజర్ న్యూస్ :**
పెంచికల్ పేట్ మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో పలు పార్టీల నుంచి సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తెలంగాణలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈ మండలంలో ఆసక్తికర పోటీ





కనివిస్తోంది. మండలంలోని పంచాయతీల వారీగా అభ్యర్థులు చెడ్వాయి పంచాయతీ: చౌదరి శ్రీనివాస్, కడంబ శ్రీనివాస్, కేరకరి ఆశన్న, గోబీరే తిరుపతి, బోయిరే సోమన్న.దరోగపల్లి: బొట్టుపల్లి హరీష్, కర్నె మహేష్, లక్కం భ్రమన్నా, జెట్టి రాజయ్య, సద్గరి బండు.ఎల్కపల్లి: భక్తు రాంచేందర్, భక్తు సంతోష్, కసిపాక రాకేష్, దుర్గం బాపు, దుగుంట తిరుపతి, లహన్ రాజు, హరికిల్లా రమాదేవి, జాడి లక్ష్మణ్.బొంబాయి గూడ: పొట్టే నరేష్, పొట్టే మహేష్, నాగపూరి గంగారాం, పొట్టే కమలాకర్.పోతపల్లి: కామెర మొండి, దుర్గం రాజ్జు, దుర్గం పోసన్న, అల్లూరి నారాయణ, అల్లూరి సంతోష్.ఎల్లూర్: చప్పిడి రవి, ఎస్డి సజీద్, బిట్టి శ్రీనివాస్, చంద్రకాంత్, బాల్నే సాయికుమార్.అగర్ గూడ: దుర్గం సౌందర్య, అల్లూరి రాజు, వగాడి కిషన్.లోడిపల్లి: గుర్లే సత్యబాయి శ్రీనివాస్, జాజిమొగ్గా శ్రీనివాస్.కొండపల్లి: అన్నం గణపతి, ఆత్రం సిద్దు, బుర్రి బిక్షపతి.కమ్మర్ గాం: పోరితేటి కళావతి, మాడే కళావతి, కొంద్రా సులోచన, మాడవి మీనాక్షి.మురళి గూడ: పోరితేటి ప్రభాకర్, ఆలం జనార్ధన్, పోరితేటి వెంకటేష్.పెంచికల్ పేట్: షేక్ ఉస్మాన్, కుమ్మరి అశోక్, హరికిల్లా రమాదేవి, చిందం మౌనిక.ఈ నామినేషన్లు త్వరలో పరిశీలించబడి, ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగనుంది . మొత్తంగా మండలంలో తీవ్ర పోటీ ఏర్పడినట్లు స్థానికులు అంటున్నారు.

## నామినేషన్ల స్వీకరణపై అధికారుల సమావేశం

**బోథ్,డిసెంబర్ 2,సూర్య మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతి ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా మూడవ విడత నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 3 నుండి 5 వరకు ఉంటుందని బోథ్ ఎంపీడీవో రమేష్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాటులు లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన దశల వారిగా చేపట్టే ప్రక్రియలను ఆయన వివరించారు. అనంతరం క్లస్టర్ వారీగా సామగ్రిని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజ్ కుమార్, పర్యవేక్షకులు రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు అంజయ్య, అశోక్, కాశీరం, మహేష్, షకీల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**పెంచికల్ పేట్ ,డిసెంబర్02,సూర్య మేజర్ న్యూస్ :**
పెంచికల్ పేట్ మండలం ఎల్కపల్లి మరియు పోతపల్లి గ్రామపంచాయతీ గోంట్ల పేట్ గ్రామ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ఏఓ రామకృష్ణ, ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా రైతుల నుండి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎ-గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ.2,389, సాధారణ గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ.2,369 ధరకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.సన్నరకం ధాన్యానికి బోనస్‌గా అదనంగా క్వింటాల్‌కు రూ.500 అందజేస్తామని పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కేంద్రానికి తీసుకురావాలని, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను ప్రతీ అర్హ రైతుకు అందించేలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు.ఈ కార్యక్రమం లో ఐకేపీ ఏపీఎం అశోక్, ఏఈఓ లు గౌసియా బేగం, వంశీ,సీసీలు, సిఏలు, విఓఏ లు మరియు ఐకేపీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.






## దంతనపల్లి భీమయ్యక్ దేవస్థానంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పూజలు

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్:** తిర్యాని మండలం దంతనపల్లిలో ఆదివాసి కొలాం సమాజం ఆరాధ్య దైవమైన భీమయ్యక్ దేవస్థానాన్ని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క దర్శించుకున్నారు.పలువురు ఆదివాసీ సంఘం నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ఆదివాసీ,కొలాం సమాజం సాంప్రదాయాలు, ఆచారాలు ఎంతో గొప్పవని, వారి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. స్థానిక ప్రజలతో సమస్యలు, అవసరాలపై మాట్లాడి, వాటి పరిష్కారానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.దర్శన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెందూర్ సుధాకర్, ఆత్రం భీమ్రావు,టేకం గంగారాం,లింగు తదితరులు పాల్గొన్నారు.





# విత్తన బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**
ముసాయిదా విత్తన బిల్లు-2025 రూపకల్పనలో ప్రతి వర్గ అభిప్రాయం కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతులు, విత్తన డీలర్లు, కంపెనీలు, రైతు ఉత్పాదక సంఘాలు, శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్న ప్రత్యేక సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త విత్తన బిల్లు రైతు ప్రయోజనాలను కాపాడేలా, నాణ్యమైన విత్తనాల సరఫరాపై కట్టుదిట్టమైన నియంత్రణలు ఉండేలా



రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి రైతు నుంచి శాస్త్రవేత్త వరకు అందరి సూచనలు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని చెప్పారు. ౕ అందరి సూచనలను లిఖితపూర్వకంగా సేకరించి రాష్ట్రానికి పంపాలని, నకిలీ విత్తనాలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో పలువురు రైతులు మాట్లాడుతూ, నాణ్యమైన విత్తనాల కొరత, అధిక ధరలు, నకిలీ విత్తనాల విక్రయం, విత్తనం వల్ల పంట నష్టపోయినప్పుడు కంపెనీల బాధ్యత వంటి అంశాలను ప్రస్తావించారు. పంటలు విఫలం అయినప్పుడు రైతుకు రక్షణ కల్పించే విధానాలు బిల్లులో ఉండాలని కోరారు. రైతు ఉత్పాదక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, స్థానిక విత్తన ఉత్పత్తికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలని, నిల్వ, రవాణా సదుపాయాలను విస్తరించాలని కోరారు. చిన్న రైతులకు అందుబాటులో ఉండే విధంగా విత్తన విధానం ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ, విత్తన తనిఖీ దళాల బలోపేతం, ల్యాబ్‌లలో ఆధునిక పరికరాలు, రైతులకు అవగాహన కార్యక్రమాల అవసరాన్ని వివరించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, ఏడిఏ.లు, విత్తన కంపెనీల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్య నేరం

**ఖానాపూర్ టౌన్ డిసెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్**
బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఖానాపూర్ ఎంపీడీవో రమాకాంత్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ అన్నారు. మంగళవారం రోజు ఎంపీడీవో కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన భేటీ బచావో బేటి




పడావో కార్యక్రమంలో వారు ప్రసంగించినారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు పెళ్లి చేయవద్దని, ఒకవేళ ఎవరైనా పెళ్లి చేస్తే చట్టరీత్యా అది నేరమవుతుందని అన్నారు. బాల్య వివాహాలను నివారించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే 1098 కు సమాచారం అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సరిత, ఖానాపూర్ సిడిపిఓ శ్రీలత, డిసిపిఓ మురళి, మిషన్ శక్తి కోఆర్డినేటర్ శ్రీ సవిత, అంగన్వాడి సూపర్వైజర్ లు, అంగన్వాడీ టీచర్లు, పంతుల్లు, ఖాజీలు, ఫ్లెక్సీ తయారీ యజమానులు, బ్యాండ్ షాప్ యజమానులు తదితరులు ఉన్నారు.

# జగన్ అన్న యూత్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
మంతెన జగన్‌మోహన్ రావు జన్మదినం పురస్కరించుకొని ఆయన ప్రజాసేవా పంథాను స్మరించుకుంటూ ప్రత్యేక శుభాకాంక్షల కార్యక్రమం అట్టహాసంగానిర్వహించబడింది. జగనన్న అభిమాని గోనే రవీందర్ , ఆత్మకూరి సంజీవ్ కుమార్, మిత్ర బృందం ఆధ్వర్యంలో కేక్ కటింగ్, పండ్ల పంపిణి, అన్నదానం కార్యక్రమం, ఇండియన్ రెడ్ క్రాస్ - ఆనంద వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించి వృద్ధులకు ప్రేమ-ఆప్యాయత పంచడం జరిగింది. మంచిర్యాల రైల్వే స్టేషన్ యందు, గవర్నమెంట్ హాస్పిటల్













- మాత శిశు వైద్యశాలరోగిణులకు, పిల్లలకు మరియు వారి కుటుంబ సభ్యులకు అన్నదానం నిర్వహించడం జరిగినది , ఏకలవ్య ఆశ్రమంలో పండ్ల పంపిణి చేసినారు. దౌడపల్లి గ్రామంలో జగనన్న అభిమానులు గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్‌లో స్మార్ట్ టీవీ ని అందించిన్నారు. ఈ కార్యక్రమంలో రహీం బ్లడ్ ఆర్గనైజర్ - అబ్దుల్ రహీం , జగనన్న యూత్ అభిమానులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలో దమ్మడం చేయడానికి
# కేజీవీల్స్ కాకుండా రోటవేటర్ వినియోగించాలి
## వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి

**మందమర్రి, డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**
వరి పంటలో దమ్ము చేయడానికి కేజీవీల్స్ వినియోగించవద్దని, ట్రాక్టర్ ద్వారా లాగు రోటవేటర్ ఉపయోగించి వరి పోలాల్లో దమ్మడం చేయాలని మందమర్రి వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి రైతులకు సూచించారు. యాసంగి వరి పొలాల్లో దద్దరిల్లించేందుకు సరైన దమ్మడం ఎలా చెయ్యాలో మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామంలోని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముత్యం తిరుపతి మాట్లాడుతూ యాసంగి వరి పొలాల్లో నేలని మెరుగుపరచే క్రమంలో దమ్ము చేయుటకు ట్రాక్టర్ ద్వారా నడిచే కేజీ వీల్స్ ఉపయోగించడం ద్వారా అవసరం ఉన్నదానికంటే ఎక్కువగా



అడుగు నుండి ఒకటిన్నర అడుగు వరకు భూమి పై పొర పెకిలించబడి భూమికి అందించిన నీరు, పంటకు అందించే ఎరువులు ఎక్కువ లోతులోకి వెళ్లి చేరడం ద్వారా పంటకు అందుబాటులోకి రాదని, అలాగే భూమి నిలువ ఉండి భూమి చౌడుబారుతుందని, మురుగు నీటి వసతి సరిగా లేక పంటలకు దిగుబడుల రూపంలో నష్టం వాటిల్లుతుందని అన్నారు. పవర్ టేక్ ఆఫ్ ద్వారా ట్రాక్టర్‌కు లాగు రోటవేటర్ అనుసంధానించాలని, ఇది బ్లేడ్‌లతో వ్యవసాయంలో మట్టిని కత్తిరించి చదును చేయడానికి, కలుపు మొక్కలను తొలగించడానికి, విత్తన పరుపులు సిద్ధం చేయడానికి పల్వరైజ్ చేస్తుందని ఇది అత్యంత ప్రభావవంతమైన పద్ధతి అని అన్నారు. అదేవిధంగా ట్రాక్టర్ ద్వారా లాగు రోటవేటర్ ఉపయోగించి వరి పోలాల్లో దమ్ము చేయడం ద్వారా కేవలం 6 నుంచి 9 ఇంచుల భూమి పై పొర మాత్రమే గుల్లగా మారి సరైన వేరు వ్యవస్థ ఏర్పడటమే కాకుండా సమర్థ నీటి, పోషకాల వినియోగం జరిగి భూమి చౌడుబారుట నుండి కాపాడుకొనవచ్చునని, గత పంట అవశేషాలను రోటవేటర్ యంత్రంనకు ఉన్న బ్లేడ్ల ద్వారా కత్తిరించబడి భూమిలో కలిపి వేయబడి భూమి పాటుగా మారుతుందని, తద్వారా పంటలలో అధిక దిగుబడులను పొందవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సండ్రోన్ పల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణకు సర్వం సిద్ధం
# పనులను పరిశీలించిన ఏరియా
## జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్**
మందమర్రి ఏరియా లోని రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ (ఫేజ్ - 02) కి సంబంధించి బుధవారం ఉదయం 10.30 నిమిషాలకు ఓ.సి మహాలక్ష్మి కంపెనీ సమీపంలో నిర్వహించబోవు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ పనుల పురోగతిని పరిశీలించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రజాభిప్రాయ సేకరణకు ప్రతి ఒక్కరూ



హాజరై తమ యొక్క అభిప్రాయాలను తెలియజేయాలని వారు కోరారు, ఈ యొక్క ఓపెన్ కాస్ట్ వల్ల రామకృష్ణాపూర్ కు పూర్వ వైభవం వస్తుందని వారు ఆశించారు. అదేవిధంగా బుధవారం నిర్వహించబోయే ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జి.ఎల్ ప్రసాద్, డిజిఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డి.జి.ఎం ఐఈడి కిరణ్ కుమార్, డీజీఎం ఈ ఎండమ్ దూప్ సింగ్, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకట్ రెడ్డి, డివై మేనేజర్ ఐటి రవి, ఎస్టేట్ ఆఫీసర్ నవనీత, సంబంధిత, సివిల్ ఎస్ఈ రాము, సివిల్ ఎస్ ఈ శ్రీధర్, జెఈ దేవ్ కుమార్, జెఈ విజయ్ కుమార్, సీనియర్ సూపర్వైజర్ ఆర్ వెంకటేశ్వర్లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు బలపరుస్తున్న అభ్యర్థులను ఓడించండి
## కోతుల సమస్యను తీర్చే
# నాయకుడిని గెలిపించండి
## అమంద శంకర్ కోతుల నివారణ ఉద్యమకర్త

**ఖానాపూర్ టౌన్ డిసెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్**
గ్రామ పంచాయతీ ఎన్నికలలో కోతుల సమస్యను తీర్చే వారికే ఓటు వేయాలని కోతుల నివారణ ఉద్యమకర్త అమంద శంకర్ ఒక ప్రకటనలో తెలిపినారు. కోతులతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఏ ఒక్క రాజకీయ పార్టీ కోతుల సమస్య తీర్చడానికి ముందుకు రాలేదని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు బలపరుస్తున్న అభ్యర్థులను ఓడించాలని, కోతుల సమస్యను తీర్చే నాయకుడిని గెలిపించాలని ఆయన కోరినారు. ఎన్నికలలో కోతుల సమస్య ప్రధాన ఏజెండా అయినప్పుడే



ప్రభుత్వాలు కోతుల సమస్య గురించి ఆలోచిస్తాయని అన్నారు. కోతుల సమస్య తీరడానికి ఈ ఎన్నికలు నాంది కావాలని పిలుపునిచ్చినారు. తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలు బలపరిచిన అభ్యర్థులను ఓడించినప్పుడే కోతుల నివారణ ఉద్యమం బలపడుతుంది అని అన్నారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులను కాకుండా, ఇండిపెండెంట్ అభ్యర్థులను గెలిపించి కోతుల తీవ్రతను ప్రభుత్వానికి తెలియచెప్పాలని అన్నారు. కోతుల సమస్యను తీర్చడానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పనిచేయాలి అన్నారు. ప్రభుత్వాలు అడవిలో విపరీత సంఖ్యలో పండ్ల చెట్లను పెంచి, కోతులను అడవికి తరలించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలిబీ బీజేపీ యువమోర్చ

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్**
క్యాతనపల్లి ఎక్స్ రోడ్ నుండి శ్రీనివాస్ గార్డెన్ వరకి రహదారి కి ఇరువైపుల ఉన్న ఇసుక మట్టి రోడ్ పైకి రావడంతో ప్రయాణికుల బైక్ లు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారని యువత మున్సిపాలిటీ కమిషనర్ కి వినతిపత్రం అందచేశారు. క్యాతనపల్లి ఎక్స్ రోడ్ నుండి శ్రీనివాస గార్డెన్ వరకి థర్డ్ లైన్ రహదారి పై ఉన్న ఇసుక మట్టిని తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా చూడాలని, అలాగే వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు గుండా శివ, నస్పూరి శివకుమార్, సంబోధి చంద్రశేఖర్ దేవరకొండ సాగర్ దీనవేని శివతేజ లు పాల్గొన్నారు.



### డిసెంబర్ 6 న బాల ప్రతిభ కళాఉత్సవ్
## రాష్ట్ర స్థాయి సాంస్కృతిక నృత్య పోటీలు

**మందమర్రి, డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో ఈ నెల 6 వ తారీఖున నిర్వహించనున్న బాలప్రతిభ కళాఉత్సవ్ - 2025 రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు సునార్కర్ రాంబాబు కోరారు. ఈ మేరకు కార్యక్రమ పోస్టర్లను పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళలలో కూడా ప్రతిభ చూపించి, ఆ రంగంలో గొప్పదనం ఆస్వాదించాలని




అన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో కళాకారులకు కొదవలేదని చదువుతోపాటు ఇష్టమైన రంగంలో రాణించాలని అన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకుడు సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఎండి మునీర్ స్మారకార్థం నిర్వహించనున్న బాల ప్రతిభ కళాఉత్సవ్ రాష్ట్ర స్థాయి సాంస్కృతిక నృత్య పోటీలు ఈ నెల 6 వ తారీఖు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక సిఈఆర్ క్లబ్ లో నిర్వహించడం జరుగుతుందని, అదే రోజు సాయంత్రం 6 గంటలకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. శాస్త్రీయ, జానపద, సినిమా నృత్య - ఫాన్సీ డ్రెస్ షో లకు సంబంధించి ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడంతో పాటు సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కళాకారులు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం 9908967967 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సలహాదారులు మద్ది వేణుగోపాల్ గౌడ్, కార్యక్రమం ఇంచార్జి ముదారపు శేఖర్, ఎండి హుస్సేన్ లు పాల్గొన్నారు.

### నామినేషన్ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**పెంచికల్ పేట్, డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్ పేట్ మండలం లోని నామినేషన్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తీవరీ సందర్శించారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు,



నియమాల మేరకు నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా జరుగుతున్నదానిపై ఆయన సమగ్ర పర్యవేక్షణ చేశారు. అందుబాటులో ఉన్న సదుపాయాలు, పనిచేస్తున్న సిబ్బంది పనితీరు, భద్రతా చర్యలు మొదలైన అంశాలను స్వయంగా, అవసరమైన మార్పులు సూచించారు. ఈ చర్యల ద్వారా ఎన్నికల నిర్వహణ మన్నికగా జరిగేందుకు కారగల సంస్థలు చర్యలు తీసుకుంటాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఆల్బర్ట్, తహసీల్దార్ తిరుపతి ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చవద్దు
### ఏఓ రామకృష్ణ

**కాగజ్నగర్, డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్ :**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలో మంగళవారం వరి కొయ్యలను కాల్చవద్దు అని గిరవెల్లి , కర్జీ గ్రామాల రైతులకి దాహేగాం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అవగాహన కల్పించడం జరిగింది. వరి కొయ్యలను కాల్చడం వల్ల నేల సారం దెబ్బతిని భవిష్యత్తులో పంటలు సమృద్ధిగా పండడం కష్టతరంగా మారుతుందని కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను రైతులకి వివరించడం జరిగింది. రైతులు తమ సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తమ సమస్యల పరిష్కారం కొరకు వారు సరియైన సూచనలు చేస్తారని ఇన్చార్జి ఏవో రామకృష్ణ తెలిపారు.



### నిర్మల్ డిపో నుండి అరుణాచలం
## తిరుపతి యాత్ర బయలుదేరిన బస్సు

**నిర్మల్ ప్రతినిధి డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి అరుణాచలం యాత్ర బస్సు బయలుదేరింది. ఈ బస్సు 2 వ తేదీ నిర్మల్ నుండి బయలుదేరి మరుసటి రోజు ఉదయం కాణిపాకం వర సిద్ధివినాయకుణ్ణి దర్శించుకొని అరుణాచలం వెళ్తుంది.




అరుణాచలం లో దర్శనం, గిరి ప్రదక్షిణ చేసుకొని 4 వ తేదీ రోజు తిరుపతి చేరుకుంటుంది. 5 వ తేదీ రోజు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం బయలుదేరి 6 వ తేదీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని అనంతరం నిర్మల్ కు చేరుకుంటుంది.డిసెంబర్ 3 వ తేదీ రోజు అరుణాచలం లో కార్తీక జ్యోతి వెలుగుతుంది కావున నిర్మల్ మండలం అక్కాపూర్ ఒకే గ్రామం నుండి 35 మంది ప్రయాణికులతో ఆర్టీసీ వారి బస్సును బుక్ చేసుకోవడం గమనార్హం, ఇదేవిధంగా ఏ గ్రామానికైనా 30 మందికి పైగా ప్రయాణికులు ఉంటే మీరు కోరుకున్న ప్రదేశాలకు బస్సు సౌకర్యం కలిపిస్తామని డిపోమేనేజర్ కే. పండరి తెలిపారు. బస్సులో బయలుదేరుతున్న ప్రయాణికులకు డిపోమేనేజర్ శుభాకాంక్షలు తెలియజేసారు.

### బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**పెంచికల్ పేట్, డిసెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్ పేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల నాయకులు లోన్కరి రమేష్ అగర్ గూడ గ్రామానికి చెందిన అల్లూరి రాజు, చెడ్వాయి గ్రామానికి



చెందిన బోయిరే సోమన్న వారితోపాటు జునుగరి సత్తన్న, లొంకరి సురేష్,చోటు, సద్దాం లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు పాల్గొన్నారు.

### నెంబర్ ప్లేట్ లేని వాహనాలను
## నడిపితే చర్యలు తీసుకుంటాం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్**

ప్రతి వాహనదారుడు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ అన్నారు. మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో తనిఖీలలో భాగంగా నెంబర్ ప్లేట్ లేని బైకులను గుర్తించినందుకు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ట్రిబుల్ రైడింగ్ చేయకూడదని, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్లో మాట్లాడవద్దని సూచించారు. నియమ, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### బిజెపి పార్టీలో భారీ చేరికలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ మండలంలోని రాజుర గ్రామానికి చెందిన పెద్దలు, మహిళలు, యువకులు గ్రామం మొత్తం ముక్కుమ్మడిగా భాజపా పార్టీలో చేరారు వీరికి భాజపా సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు వారికి పార్టీ కాండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరారని అన్నారు,గ్రామాలు అభివృద్ధి చెందవంటే కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే పనులు జరిగాయని అన్నారు, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మోతుగూడ గ్రామ పంచాయతీ లో భాజపా బలపరిచిన అభ్యర్థి గెలవడం కాయం అన్నారు, ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, భాజపా జిల్లా యూత్ అధ్యక్షులు గాజుల రాజేంద్రప్రసాద్, యువ నాయకుడు అరిగెల అనురాగ్, నాయకులు దీపక్ రావ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## చెక్ పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ

**కాగజ్నగర్, డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ నితిక పంత్ ఈరోజు మంగళవారం అంతర్రాష్ట్ర సరిహద్దులో సిర్పూర్ టీ మండలం లోని వెంకట్రావుపేట వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టీ (ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్) లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి,



సిబ్బంది కి పలు సూచనలు చేశారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్పోస్ట్ వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, విధులలో ఉన్న సిబ్బంది సరైన డ్యూటీ రోస్టర్ ప్రకారం క్రమబద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, అక్రమ మద్యం ఇతర నిషేధిత వస్తువుల రవాణా అయ్యే అవకాశం ఉంటుందని, చెక్పోస్ట్ నందు డ్యూటీలో ఉన్న అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతీ వాహనం మరియు వ్యక్తిని కచ్చితంగా, క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే వదిలిపెట్టాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ ఆదేశించారు. ఎన్నికలను స్వచ్ఛంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఏ విధమైన రవాణా జరగకుండా కట్టుదిట్టమైన తనిఖీలు కొనసాగించాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ లో ఎస్పీ వెంట కాగజ్నగర్ డి.ఎస్.పి వాహిదుద్దీన్, సిర్పూర్ (టి) ఎస్.ఐ సురేష్ లు పాల్గొన్నారు.

### శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ను
## పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**ఖానాపూర్ టౌన్ డిసెంబర్ 02 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామంలో శిథిలావస్థలో



ఉన్న వాటర్ ట్యాంక్ ను అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మ ద్ పరిశీలించినారు. తదుపరి చర్యలు త్వరలో చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీఓ రత్నాకర్ రావు, మిషన్ భగీరథ ఈఈ సందీప్, డిఈ హరీష్, ఏఈ కృష్ణ , పంచాయతీ కార్యదర్శి రంజిత్ తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెంచికల్ పేట్, డిసెంబర్ 02,సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలం పోతపల్లి గ్రామపంచాయతీ గోంట్ల పేట్ గ్రామ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా రైతుల నుండి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎ-గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాల్కు రూ.2,389, సాధారణ గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాల్కు రూ.2,369 ధరకు కొనుగోలు చేయనున్నట్లు సంబంధిత అధికారి ఏపీఎం




అశోక్ తెలిపారు.సన్నరకం ధాన్యానికి బోనస్గా అదనంగా క్వింటాల్కు రూ.500 అందజేస్తామని పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కేంద్రానికి తీసుకురావాలని, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను ప్రతీ అర్హ రైతుకు అందించేలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు.ఈ కార్యక్రమం లో ఏఈఓ గౌసియా బేగం, సీసీ లు సిఏ లు మరియు ఐకేపీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 03 డిసెంబర్ 2025

## చైనా మాంజా విక్రయంపై జిల్లాలో ప్రత్యేక తనిఖీలు

### చైనా మాంజా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఎటువంటి రాజీ ఉండదు - జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**నిర్మల్ ప్రతినిధి డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో చైనా మాంజా విక్రయాన్ని నిరోధించేందుకు జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. పతంగులు ఎగరేసే సీజన్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చైనా మాంజ





వినియోగం, రవాణా, నిల్వ మరియు విక్రయాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. నిర్మల్ పట్టణంలోని కిరాణా దుకాణాలు, చిన్నపాటి వ్యాపార కేంద్రాలను సందర్శించి అక్కడ చైనా మాంజా నిల్వ లేదా విక్రయం జరుగుతోందా అని పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. దుకాణదారులకు చైనా మాంజా విక్రయం చట్టపరంగా నిషేధించబడిందని, దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టంగా తెలియజేసారు. పర్యావరణానికి హానికరంగా ఉండే ఈ మాంజా ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసే ఘటనలు అనేక ప్రాంతాల్లో నమోదవుతున్న నేపథ్యంలో, నిర్మల్ జిల్లా పోలీస్ తమ పరిధిలో ఈ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు సంకల్పబద్ధంగా చర్యలు చేపడుతోంది. పోలీసులు ప్రజలను కూడా అప్రమత్తం చేస్తూ చైనా మాంజా అమ్మకం, కొనుగోలు, ఉపయోగం వంటి వాటిని ఎక్కడ గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని విజ్ఞప్తి చేసారు. పతంగులు ఎగరేసేటప్పుడు సురక్షిత మాంజానే ఉపయోగించాలి, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీస్ అధికారులు సూచించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పట్టణ ఎస్ఐ సంజీవ్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నితికా పంత్

### - శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచన

**చింతలమానేపల్లి, డిసెంబర్ 02, సూర్య మజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు. ఎస్పీ ఎస్‌హెచ్‌ఓ నరేష్, స్టేషన్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేకచర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో లా అండ్ ఆర్డర్ విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ, పికెటింగ్, పెట్రోలింగ్ ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజా భద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట కాగజనగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, కౌటాల సీఐ సంతోష్ కుమార్ ఉన్నారు.




### గత పాలకుల ధన దాహం వల్లనే

## పల్లెలు అభివృద్ధి చెందలేదు

### -ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**కాగజ్నగర్, డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్:**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లో గత పాలకులు దరిగాం గ్రామాన్ని దోచుకున్నారు పనులు చేయకుండానే నిధులు లూటీ చేశారు చదువుకున్న యువకున్ని గెలిపించి గ్రామాన్ని కాపాడుకుందాం**

దరిగాం గ్రామాన్ని గత పాలకులు దారుణంగా దోచుకున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఈ గ్రామం వందేళ్ల నుండి ఉన్నా,ఇప్పటివరకు రోడ్డు లేదని మౌళిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. సర్పంచ్ గా గెలిచినా ఆదివాసులను మోసం చేసి వారి సంతకాలు పట్టించుకోని నిధుల్ని లూటీ చేశారని మండిపడ్డారు. ఈ రోజు దరిగాం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిని ఖరారు చేశారు.అందరూ చదువుకున్న అభ్యర్థిని గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో కేసిఆర్ పల్లెప్రకృతి వనం ఏర్పాటు చేసి గ్రామాన్ని పచ్చదనం



చేయాలని ఆలోచన చేస్తే,ఇక్కడ మాత్రం దట్టమైన అడవిలో కేవలం బోర్డు పెట్టి,ఒక్క మొక్క కూడా నాటకుండా బిల్లులు లూటీ చేశారన్నారు. అంగన్ వాడీ కేంద్రం ఉన్నా టీచర్ రావడం లేదని,పిల్లలకు చదువు చెప్పే నాథుడే లేడని ఆరోపించారు. సర్పంచ్ గా గెలిచిన ఆదివాసులను నామమాత్రులను చేసి,వారి పేరిట వచ్చే అన్ని పనులను వారికే తెలియకుండానే మోసం చేశారన్నారు. ఈ గ్రామం నిధులతో బయటి వ్యక్తులు బాగుపడ్డారని కనీసం లక్ష రూపాయల పని కూడా అక్కడ పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాము కరిచినా,గర్భిణీ స్త్రీలు పురిటి నొప్పులతో బాధపడినా, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ప్రాణాన్ని కాపాడుకోవడానికి కాగజ్‌నగర్ చేరే లోపు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.45 ఏళ్లుగా పాలించిన పాలకులకు కనీసం ఈ గ్రామానికి వెళ్లడానికి బ్రిడ్జి నిర్మించేందుకు కూడా మనస్సు రాలేదని,ఇలాంటి దుర్మార్గులను మరోసారి గెలిపించుకుంటే ఊరినే అమ్మేస్తారంటూ మండిపడ్డారు. గ్రామానికి వెళ్లడానికి నిర్మించిన బ్రిడ్జి అవినీతి అక్రమాల వల్ల కనీసం రెండేళ్లు కూడా నిలువకుండానే కుంగిపోయిందన్నారు. ఐటిడిఎ అధికారులు జిల్లా అధికారులు ఒక్కరు కూడా ఆ గ్రామానికి వచ్చి వారి పరిస్థితిని చూడడం లేదని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో తాము బలపరిచిన అభ్యర్థిని నిలబెడితే దరిగాం గ్రామానికి రోడ్డు సౌకర్యం,సెల్ ఫోన్ నెట్ వర్క్ సౌకర్యం ,పిల్లలు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మాటిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఇతర పార్టీల నాయకులు వచ్చి డబ్బు పంచినా, మద్యం పంపిణీ చేసినా, దేవుళ్ల మీద ఒట్లు వేసి ప్రమాణం చేసినా నమ్మొద్దన్నారు. తమ అభ్యర్థి కన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, కాగజ్‌నగర్ మండల నాయకులు మిన్హాజ్, తన్నీరు పోచం, మహమూద్, వాసు, బాబర్, సలీం, హనుమంతు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

### - ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్

**మందమర్రి, డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ మందమర్రి మండలంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయనున్న సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు బుధవారం అభ్యర్థుల నుండి సేకరించనున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 10 గ్రామ పంచాయతీలు ఉండగా 3 క్లస్టర్లు ఏర్పాటు చేసి 3 నుండి 5 వ తారీఖు వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు క్లస్టర్ కేంద్రాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరించ నున్నామని తెలిపారు. అందుగులపేట, పులిమడుగు, బొక్కలగుట్ట స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు అందుగులపేట క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేయాలని, అలాగే సారంగపల్లి, శంకర్ పల్లి, చిర్రకుంట స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు సారంగపల్లి క్లస్టర్ లో దాఖలు చేయాలని, పొన్నారం, వెంకటాపూర్, ఆదిల్ పేట్, మామిడిగట్టు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు పొన్నారం క్లస్టర్ లో నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

### డిసెంబర్ 26న జరిగే సిపిఐ

## బహిరంగ సభను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ సిపిఐ పార్టీ కార్యాలయం లోని మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఈనెల 26న రామకృష్ణాపూర్ పట్టణంలో సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది అని ఈ సభకు పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు నాయకులు కార్మికులు కర్షకులు సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు రావడం జరుగుతుంది అని అన్నారు. బుధవారం నిర్వహించి ఆర్కె పి ఓసి ఫేజ్ - 2 ప్రాజెక్ట్ పై సింగరేణి యాజమాన్యం, అధికారులు పాల్గొని ప్రజాభిప్రాయ సేకరణ (పబ్లిక్ హియరింగ్) నిర్వహించడం జరుగుతుంది అని ఈ ప్రాజెక్టు వలన రామకృష్ణాపూర్ లో ఉన్న ప్రజలకు



కాలనీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రాజెక్టును అడ్డుకుంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఓసి వలన ఆర్కే ఫోర్ గడ్డ ప్రాంత నివాసులు దుమ్ము ధూళి కాలుష్యంతో చాలా ఇబ్బందులు పడి బ్లాస్టింగ్ వలన ఇండ్లు కూడా పగులు వచ్చి కూలిపోవడం జరిగినది అనారోగ్యాలకు గురై కొందరు చనిపోవడం కూడా జరిగినది అందుకని ఆర్కే -4 గడ్డ ప్రాంత నివాసులకు నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలని కోరారు అదేవిధంగా స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి రామకృష్ణాపూర్ ఏరియాకు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి అభివృద్ధి పనులు సిసి రోడ్లు డ్రైనేజీలు బోర్వెల్స్ ఏరియా డెవలప్మెంట్ కొరకు డి ఎం ఎఫ్ టి, సిఎస్ఆర్ నిధులు ఇక్కడే కేటాయించాలని వారు సింగరేణి యాజమాన్యంను కోరారు గతంలో కూడా ఓసి ప్రారంభ సమయంలో ఏరియా డెవలప్మెంట్ చేస్తామని చెప్పి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి మాట తప్పడం జరిగినది అందుకని ఈసారి అలా చేస్తే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోరాటం చేయక తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, కాదండి సాంబయ్య, నక్క వెంకటస్వామి, ఏగుడ మొండి, సిపిఐ నాయకులు, ఈరవేణి రవీందర్, మామిడాల సత్యనారాయణ, బోయ పోతుల కొమురయ్య, తోకల రాజన్న, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర సరిహద్దు లో గల వెంకట్రావుపేట

### చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సిర్పూర్ (టి) డిసెంబర్ 02, సూర్య మజర్ న్యూస్**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలని లక్ష్యంగా జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ మంగళ వారం అంతర్‌రాష్ట్ర సరిహద్దులో సిర్పూర్ (టీ) మండలం లోని వెంకట్రావుపేట వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టీ (ఇంటర్ స్టేట్ చెక్‌పోస్ట్)లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించి, సిబ్బంది కి పలు సూచనలు చేశారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్ట్ వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, విధులలో ఉన్న సిబ్బంది సరైన డ్యూటీ రోస్టర్ ప్రకారం క్రమబద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, అక్రమ మద్యం మరియు ఇతర నిషేధిత వస్తువుల రవాణా అయ్యే అవకాశం ఉంటుందని, చెక్‌పోస్ట్ నందు డ్యూటీలో ఉన్న అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ప్రతీ వాహనం మరియు వ్యక్తిని కచ్చితంగా, క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే వదిలిపెట్టాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ గారు ఆదేశించారు. ఎన్నికలను స్వచ్ఛంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఏ విధమైన రవాణా జరగకుండా కట్టుదిట్టమైన తనిఖీలు కొనసాగించాలని ఎస్పీ నితిక పంత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ లో ఎస్పీ వెంట కాగజ్నగర్ డి.ఎస్.పి వాహిదుద్దీన్, సిర్పూర్ (టి) ఎస్.ఐ సురేష్ లు పాల్గొన్నారు.

